ప్రజాశక్తి

మంగళవారం 9 డిసెంబర్ 2025 | 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

ప్రజా సమస్యలపై కార్యకర్తలు ఉద్యమించాలి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి



మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

దేశంలో పెరుగుతున్న మతోన్మాద, మూఢ విశ్వాస శక్తులు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్న వేళ.. పార్టీ శాఖలు ప్రజల్లో నిత్యం పనిచేసే అంకితభావ కేంద్రాలుగా మారాలని, ప్రజలకు అండగా నిలవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి సూచించారు. ప్రజా సమస్యలపై కార్యకర్తలు ఉద్యమించాలన్నారు. సోమవారం నగరంలోని సుందరయ్య భవనంలో జరిగిన సిపిఎం జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం రెండో రోజు చర్చలు పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయి . ఈ కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ ప్రజాపంథా లక్ష్యంతో శాఖలను పటిష్టం చేయడం ప్రస్తుత కర్తవ్యమని స్పష్టం చేశారు. నిరంతరం ప్రజల్లో పని చేసి ప్రజాసమస్యలను గుర్తించడం, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు చేపట్టడం ద్వారానే ప్రజల్లో ఆత్మ విశ్వాసం నింపగలుగుతామని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సాంస్కృతిక రంగంపై జరుపుతున్న 'దాడులు' కేవలం కళాకారుల పైనే కాదని, సమాజపు వైవిధ్యం, విమర్శనాత్మక ఆలోచన, శాస్త్రీయ దక్పథం మీదే దెబ్బకొడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజాసాంస్కృతిక వేదికలను కాపాడుకోవాలంటే సిద్ధాంతపరమైన దక్పథం కలిగిన, నిరంతర శిక్షణ పొందిన ▶ 2లో

ముంచుతున్న 'తేమ'.!

- ధాన్యంలో తేమ శాతం 17 లోపే ఉండాలన్న నిబంధనని సొమ్ము చేసుకుంటున్న మిల్లర్లు
- వాతావరణం అనుకూలించక పంటలకు నష్టం ..
- ఆందోళనతో ధాన్యాన్ని తెగ నమ్ముకుంటున్న రైతులు



రోడ్డు పక్కన రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పైరుకు సంబంధించి కోతలు మొదలయ్యాయి. వరి కోతలతో పాటే వరుసగా అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడటం లేదా ఆకాశం మేఘావృతమై ఉంటోంది. ఈ కారణంగా ధాన్యం కోతల అనంతరం ఆరబెట్టుకునే అవకాశం రైతులకు ఉండటం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ పంట అమ్మాలంటే తేమ శాతం 17గా ఉండాలి. కానీ వరి కోతలు ప్రారంభం అయినప్పటి నుంచి వర్షాలు లేదా మంచుతో ధాన్యాన్ని ఆరబెట్టుకునే అవకాశం రైతులకు లేదు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో రైతులు తాము పంట నష్టపోతామన్న ఆందోళనలో ధాన్యాన్ని తెగనమ్ముకుంటున్నారు. గతంలో ధాన్యం ఆరబెట్టుకునేందుకు అన్ని మిల్లుల్లో డ్రయ్యర్సు ఉండేలా చూస్తామని, వ్యవసాయ మార్కెట్ కమిటిల్లో డ్రయ్యర్సుని అందుబాటులోకి తేస్తామని చెప్పేవారు. కానీ తేమ శాతం పేరుతో రైతులు భారీగా నష్టపోతున్నా.. ఆదుకునే చర్యలు ఉండటం లేదు. జిల్లాలో 2.16 లక్షల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేశారన్న వ్యవసాయ శాఖ అంచనాల మేరకు 117 ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించారు. 73 మిల్లులను ఎంపిక చేశారు. రైతుల అవసరాల మేరకు టార్పాలిన్ పట్టలు, 13 లక్షల గోనె సంచులు ధాన్యం కొనుగోలుకు సిద్ధం చేశారు. తేమ యంత్రాలు సిద్ధంగా ఉంచారు. రైతులు వరి ధాన్యం బాగా ఎండిన తర్వాతే సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, ధాన్యంలో 17 శాతం కంటే తక్కువ తేమ ఉండేలా రైతులు చూసుకోవాలని చెప్పారు. ఏ గ్రేడ్ వరి రకం 75 కిలోల బస్తాకు రూ.1,792, సాధారణ రకం రూ.1,772 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. గత సంవత్సరంలో జిల్లాలో 90 వేల క్వింటాలు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం 2 లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు తెలిపారు.

జిల్లాలో ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుపుతున్నప్పటికీ పలు కారణాలతో రైతులు ▶ 3లో

మద్యంపై మహిళల యుద్ధం

- కోటపాడులో బెల్ట్‌షాపులపై దాడి
- అక్రమంగా దాచిన మద్యం సీసాలను తీసుకొచ్చి దహనం

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలో కోటపాడు గ్రామంలో మహిళలు మద్యంపై యుద్ధం ప్రకటించారు. బెల్ట్‌షాపుల నిర్వహణపై ధ్వజమెత్తారు. సోమవారం రాత్రి ప్రదర్శనగా వెళ్లి బెల్ట్ షాపులపై దాడి చేశారు. అక్రమంగా దాచిన మద్యం సీసాలను తీసుకొచ్చి వీధిలో తగలబెట్టారు. ఇక నుంచి మద్యం అమ్మితే ఊరుకునేది లేదని నిర్వాహకులను హెచ్చరించారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి సోమవారం రాత్రి కోటపాడు గ్రామంలోని దళిత కాలనీలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళలు మాట్లాడుతూ బెల్ట్ షాపులు గ్రామంలో ఏడు నడుస్తున్నాయని, మద్యం వల్ల తమ కుటుంబాలు సర్వనాశనమవుతున్నాయని ▶ 2లో



బెల్టుషాపుపై దాడి చేస్తున్న మహిళలు

సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు

- జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి
- అధికారులకు మంత్రి స్వామి ఆదేశం



సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమిష్టి కృషితో పని చేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. బంగారు పతకాన్ని సాధించడం ద్వారా యర్రగొండపాలెం యాస్పిరేషనల్ బ్లాక్ సాధించిన విజయమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన ప్రభుత్వ సిబ్బందికి అభినందన కార్యక్రమాన్ని జిల్లా ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి ఆడిటోరియంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి డిబివి స్వామితో పాటు కలెక్టర్ పి.రాజబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.

ఆయా విభాగాలలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా పర్యవేక్షించిన జిల్లాస్థాయి అధికారులను మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే ఈ సందర్భంగా సత్కరించారు. ముందుగా ఆయా శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వీరు సందర్శించి, 'సంపూర్ణత అభియాన్ ' కార్యక్రమాన్ని తెలియజేసేలా ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింటు వద్ద ఫోటోలు దిగారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.మండల స్థాయి సిబ్బంది అందరూ అతిథులు, ఉన్నతాధికారులతో గ్రూప్ ఫోటో దిగారు.

రాష్ట్రంలోనే ఫస్ట్..!

ఈ విధంగా రాష్ట్రంలో ▶ 3లో

ట్యాంకర్‌ను ఢీకొట్టిన లారీ

- చెలరేగిన మంటలు
- ట్యాంకర్ డ్రైవర్ సజీవదహనం



దహనమవుతున్న ట్యాంకర్

ప్రజాశక్తి-బేస్తవారిపేట

టమోటా లోడ్‌తో అనంతపురం నుండి రాజమండ్రి వెళ్తున్న ఐషర్ వెహికల్ టైర్ పంచరై ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. రెండు వాహనాలు ఢీకొన్న సమయంలో మంటలు చెలరేగాయి. క్షణాల్లో మంటలు ట్యాంకర్ క్యాబిన్‌కు వ్యాపించడంతో ట్యాంకర్ డ్రైవర్ సజీవ దహనమయ్యారు. ఈ ఘటన అమరావతి- అనంతపురం జాతీయ రహదారిపై పెంచి కలపాడు గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగింది. ఐషర్ లారీ అనంత పురం నుండి రాజమండ్రికి టమోటాల లోడుతో వెళుతుండగా ఒక టైరుకు పంచ రైంది. దీంతో లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ముడి చమురు ఆయిల్ ట్యాంకర్‌ను ముందు భాగంలో ఢీకొట్టింది. అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ట్యాంకర్ డ్రైవర్ పైడికొండలు దుర్గారావు విష్ణుమూర్తి(40) అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. దుర్గా రావుది పశ్చిమ గోదావరి జిల్లా, దేవరపల్లి గ్రామంగా గుర్తించారు. ఐషర్ వాహనం డ్రైవర్ వాహనంలో నుంచి దూకడంతో గాయాలయ్యాయి. కంభం ఫైర్ సిబ్బంది వచ్చి.. మంటలను అదుపు చేశారు.

మద్యంపై మహిళల యుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. మా గ్రామంలో మద్యం అమ్మటానికి వీల్లేదని, ఇందుకోసం ఏ పోరాటానికైనా సిద్ధమేనని చెప్పారు. మహిళలందరూ ఏకమై.. బెల్ట్ షాపులపై దాడికి సిద్ధమయ్యారు. మొదట దళిత కాలనీ పక్కనే ఉన్న బత్తుల కొండలు బెల్ట్ షాప్ పైకి వెళ్లారు. బెల్ట్ షాపులోకి ప్రవేశించి సీసాల కోసం వెతికారు. ముందుగానే సమాచారం అందుకున్న కొండలు వాటిని వేరేచోటకు పంపాడని గ్రహించిన మహిళలు.. అక్కడ నుండి ఇరగని గోవిందమ్మ బెల్ట్ షాప్ దగ్గరికి వెళ్లారు. గోవిందమ్మతో మాట్లాడారు. ఆమె పంగులూరు, ముప్పవరం బ్రాందీ షాపుల నుండి మద్యం బాటిళ్ళు తీసుకొస్తున్నామని, తన భర్త యాదగిరికి బాగాలేకపోవటం వల్లనే ఈ పని చేస్తున్నానని చెప్పింది. ఇక నుండి ఈ మద్యం అమ్మితే ఊరుకోమని మహిళలు హెచ్చరించారు. తరువాత గ్రంధి రామారావు, గ్రంధి మహాలక్ష్మి బెల్ట్ షాపులపై మహిళలు దాడి చేశారు. కొద్దిసేపు వారితో వాగ్వివాదం జరిగింది. తరువాత తలుపులు లాగి ఇంట్లోకి వెళ్లి దాచిపెట్టిన మద్యం సీసాలను, గ్లాసులను, ఖాళీ మద్యం సీసాలను బయటికి తీసుకొచ్చారు. వాటిని వీధిలో పడేసి.. దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు రమాదేవి మాట్లాడుతూ మద్యం వల్ల అనేక కుటుంబాలు సర్వనాశనం అయిపోతున్నా.. ప్రభుత్వం ఆదాయం వస్తుందని మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తోందని, ఇందులో ప్రజాప్రతినిధులకు కూడా వాటాలు ఉన్నాయని అన్నారు. పేదలు రెక్కల కష్టం మొత్తం మద్యానికి ఖర్చు పెడుతున్నారని, కుటుంబాలు నాశనం అవ్వడమే కాకుండా, పిల్లల జీవితాలు కూడా సర్వనాశనం అవుతున్నాయని రమాదేవి అన్నారు. మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని, బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు, సభ్యుడు గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ, గతంలో ఇక్కడ బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా మహిళలు పోరాడారని, మరోసారి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ప్రజాసమస్యలపై కార్యకర్తలు ఉద్యమించాలి

(మొదటిపేజీ తరువాయి)

నాయకత్వాన్ని తయారు చేయాల్సిన అవసరం ఉందని, దాని కోసం పార్టీ అన్ని స్థాయిల్లో ప్రతిరోజూ కషి చేయాలని పిలుపునిచ్చారు.

పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతం కావాలంటే శాఖలను బలపరచడంపైనే ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రజల స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలుగా మలుస్తూ పార్టీ విస్తరణ జరగాలని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై ఇంకా బలమైన పోరాటాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవీ.కొండారెడ్డి అధ్యక్షులుగా వ్యవహరించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, డి. సోమయ్య, జిల్లా, మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, జిల్లా నలుమూలల నుంచి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

'మీ కోసం'కు 2 అర్జీలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమంలో రెండు అర్జీలు దాఖలైనట్టు తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి సురేష్‌బాబు, ఎంఈఓ డి వెంకారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, మండల హౌసింగ్ ఏఈ ఎన్ మణిప్రసాద్, ఏపీవో వాసంతి, ఏఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీలో తగ్గిన నీటి ప్రవాహం

- వరినాట్లకు ఆలస్యం
- రైతుల ఆందోళన



సాగర్ ఆయకట్టు పరిధిలో వరి నాట్లు వేస్తున్న కూలీలు

ప్రజాశక్తి-దర్శి

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో రైతులు వరి నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని త్రిపుర సుందరాపురం, కొర్లమడుగు, తాళ్లూరు మండలం బొద్దికూరపాడు, చింతలపాలెం గ్రామాలలో ఒంగోలు బ్రాంచి కెనాల్ పరిధిలో సాగర్ నీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. దీంతో నాట్లకు ఆలస్యం అవుతున్నట్లు రైతులు వాపోతున్నారు. నీరు సక్రమంగా రావడం లేదని, నాట్లు సాగక నారు ముదిరి పోతున్నట్లు త్రిపుర సుందరాపురం రైతులు రూపినేని వెంకటేశ్వర్లు, నారాయణ తెలిపారు. నీరు సక్రంగా వస్తే ఈపాటికే వరి నాట్లు పూర్తి అయ్యేవని తెలిపారు. అక్టోబర్ చివరలో వచ్చిన మొంథా తుఫాను ప్రభావంతో వర్షాలు బాగా పడి కాలువలకు నీరు వచ్చినట్లు తెలిపారు. దీంతో అధికారులు సాగర్ నుంచి నీటి సామర్థ్యాన్ని తగ్గించినట్లు తెలిపారు. ఈనెల మొదటిలో తుఫాను వస్తుందని సాగర్ కాలువలో నీటి ప్రవాహన్ని తగ్గించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఒంగోలు బ్రాంచి కెనాల్‌కు 1300 క్యూసెక్కు నీరు విడుదల కావాల్సి ఉందన్నారు. అయితే కేవలం 600 క్యూసెక్కుల నీరు విడుదల కావడంతో ఓబీసీలోని చివరి ఆయకట్టి రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు ఉన్నతాధికారులతో మాట్లాడి నీటి సామర్థ్యాన్ని పెంచినట్లు దర్శి ఎన్ఎస్‌పి ఇఇ యు.విజయలక్ష్మి తెలిపారు. సోమవారం సాగర్ కెనాల్ వద్ద పదివేల క్యూ సెక్కులు నీటిని విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. ప్రకాశం జిల్లాకు వచ్చే నీరు 85/3 వద్ద 2600 క్యూసెక్కులు, ఓబీసీలో 670 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. ఎగువ ప్రాంతంలో నీరు తగ్గినందు వలన ఇక్కడ తగ్గించామని మంగళ, బుధవారాల్లో ఓబీసీకి 1000 క్యూసెక్కులపైగా నీటిని విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. దీనిపై దర్శి డివిజన్‌లి2 డిఇ దివాకర్‌రావును వివరణ కోరగా సాగర్ నుంచి వదిలి నీరు రైతులు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలు బ్రాంచి దర్శి పరిధిలో రైతులు 40,000 ఎకరాలు మెట్ట వరి సాగు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈపాటికే 26,120 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేసినట్లు తెలిపారు. వరి 13,904 ఎకరాలకరు గాను ప్రస్తుతం 12,290 ఎకరాల్లో నాట్లు వేసినట్లు తెలిపారు. మిగిలిన వేయి ఎకరాలకు కూడా నీటిని విడుదల చేస్తామని తెలిపారు. చివరి భూములైన త్రిపుర సుందరాపురం, కొర్లమడుగు, బొద్దికూరపాడు, చింతలపాలెం తదితర గ్రామాలకు నీరు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ముంచుతున్న 'తేమ'.!

(మొదటిపేజీ తరువాయి)

మిల్లర్లకే ధాన్యం అమ్మకాలు జరుపుతున్నారు. అయితే తేమ శాతం 17కు మించి ఉంటున్న క్రమంలో తరుగు కింద బస్తాకు 7 కిలోల నుంచి 13 కిలోల వరకు మినహాయించుకుని మిల్లర్లు రైతులకు నగదు చెల్లింపులు జరుపుతున్నారు. దీంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. దీంతో పాటు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళలో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. ధాన్యంలో తేమ 17 శాతంకు మించి ఉన్న సందర్భాల్లో కేంద్రాల సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ధాన్యం కొనుగోలుకు, తేమ శాతం ఎక్కువగా సందర్భాల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయం గురించి రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి పోవడంతో ఆయన బహిరంగానే హెచ్చరించాల్సి వచ్చింది. రైతులెవరూ ఆందోళన చెందవద్దని వరిసాగు చేసిన రైతుల నుంచి ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందన్నారు. కానీ ధాన్యం తేమ విషయంలో సడలింపులు లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. జిల్లాలో అత్యధికంగా పంట నూర్పిడి యంత్రాలతో రైతులు వరి నూర్పిడిలు చేస్తున్నారు. వాతావరణం అనుకూలంగా లేని కారణంగా ధాన్యం నూర్పిడి, ఆరబెట్టే అవకాశం లేకపోవడం, ధాన్యం రవాణాలో ఇబ్బందుల కారణంగా రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు లేదా మిల్లర్లకు అమ్మకాలు చేస్తున్నారు. గతేడాది ధాన్యం అమ్మకాల్లో తేమ శాతం 22 వరకు సడలింపు ఇచ్చారు. కానీ ఈ ఏడాది తేమ శాతం కారణంగానే రైతులు నష్టపోతున్న నేపథ్యంలో కొంత సడలింపు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో డ్రయ్యర్సుని అందుబాటులోకి తెచ్చి, జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి.. రైతులకు మేలు జరిగే చర్యలు తీసుకోవలసి ఉంది.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

ప్రజాశక్తి-శింగరాయకొండ : శింగరాయకొండలోని పిఎన్‌సిఎ డిగ్రీ కళాశాల ఎస్ఎస్ఎస్ యూనిట్-1 విద్యార్థినులు తాము దత్తత తీసుకున్న సోమరాజుపల్లిలో సోమవారం స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు గ్రామాన్ని శుభ్రపరంగా ఉంచడం, నీరువృథా కాకుండా చూసుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి, కళాశాల చైర్మన్ పి.శ్రీనివాసరావు, గ్రామ సెక్రెటరీ శ్రీనివాసరావు, కళాశాల ఉపాధ్యాయులు ప్రసాద్, డేవిడ్ పాల్గొన్నారు.



రమణయ్యను అభినందిస్తున్న కలెక్టర్ రాజాబాబు

స్వర్ణ రమణయ్యకు అభినందనలు

ప్రజాశక్తి- పిసిపల్లి : ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిూస్ జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైన స్వర్ణ రమణయ్యను జిల్లా కలెక్టర్ పి.రాజబాబు, జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ మరియు జిల్లా స్పోర్ట్స్ అధికారి రాజరాజేశ్వరి సోమవారం అభినందించారు. పిసిపల్లి మండలం వెంగళాయపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడి గా పనిచేస్తున్న రమణయ్య జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపిక కావడంతో వారు అభినందలు తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లోనూ ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ రాజాబాబు తెలిపారు. రమణయ్యకు అభినందనలు తెలిపిన వారిలో యుటిఎఫ్ నాయకులు ఏసుబాబు, పోతులూరయ్య, రమేష్ మాధవరావు, జి.నరసింహారెడ్డిఉన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు


కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-దర్శి :దొనకొండ, కురిచేడు మండలాలను మార్కా పురం జిల్లాలోనే ఉంచాలని కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకట కష్ణారెడ్డి సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. దొనకొండ, కురిచేడు మండలాలు ప్రకాశం జిల్లాలో ఉంటే అక్కడి ప్రజలకు కలిగే నష్టాన్ని గురించి కలెక్టర్‌కు వివరించారు. నియోజక వర్గంలోని పెద్దపంచాయతీలోని తీసుకొని మండలాలుగా ఏర్పాటు చేసి దర్శి నియోజకవర్గాన్ని అలాగే ప్రకాశం జిల్లాలో కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుధీర్‌వర్మ పాల్గొన్నారు.

నారాయణస్వామికి ఘన నివాళి

ప్రజాశక్తి-దొనకొండ

దొనకొండ మండలం పడమటి వెంకటాపురం పంచాయతీ పరిధిలోని బాపనపల్లి గ్రామ టిడిపి నాయకుడు పత్తి గురవయ్య కుమారుడు పత్తి నారాయణస్వామి ఆదివారం రాత్రి హైదరాబాద్ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి యువనాయకుడు డాక్టర్ కడియాల లలితసాగర్ సోమవారం నారాయణస్వామి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు మోడీ ఆంజనేయులు,మండల మాజీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, గ్రామ నాయకులు, క్లస్టర్లు, యూనిట్ మరియు బూత్ ఇన్‌ఛార్జులు తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న కడియాల లలిత్ సాగర్

బైకులు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

బైకులు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన టంగుటూరు మండలం మర్లపాడు గ్రామంలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... మర్లపాడు గ్రామానికి చెందిన నాయుడు వెంకటరావు(52) అనే వ్యక్తి చీమకుర్తిలోని కృష్ణసాయి గ్రానైట్‌లో గత 25 సంవత్సరాల నుంచి పని చేస్తున్నాడు. రోజులాగే విధుల నిర్వహణ కోసం ఆదివారం ఉదయం 7.30 గంటల సమయంలో చీకుమర్తి వెళ్తున్నాడు. ఒంగోలు మంగమూరు డొంక వద్ద ఉన్న వర్మ హోటల్ సమీపంలోకి వెళ్లేసరికి బైకు ఢీకొంది. దీంతో వెంకటరావుకు తీవ్రగాయలయ్యాయి. క్షతగాత్రుడిని ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-పామూరు

ఓ యువకుడు ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు వద్ద ఉన్న బాలాజీ లాడ్జిలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం కడియంపాడు గ్రామానికి చెందిన సుంకే వెంగబాబు (34) ఆదివారం రాత్రి లాడ్జిలోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన లాడ్జి ఓనర్ పోలీసులకు సమాచారం అందించారు. ఎఎస్ఐ జిలాని బాష ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి బంధువులకు సమాచారం అందించారు. మృతుడి బంధువుల సమక్షంలో తాళాలు పగులగొట్టి మృతదేహాన్ని కిందికు దించారు. విఆర్ఓ దినేష్ పంచనామా నిర్వహించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుడు సుంకే వెంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ బాష తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని అయినముక్కుల సమీపంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు దర్శనం చిన్న యేసులు(56) అయినముక్కుల సమీపంలోని అంబరాయి కట్ట నుంచి సుందరయ్య కాలనీ వెళ్లే దారిలో ఒక పిచ్చిచెట్టు కింద ఉరివేసుకొని మృతి చెందాడు. అయితే ఈ మృతి అనుమానాస్పదంగా ఉందని పోలీసులు తెలిపారు. సిఐ అజయ్ కుమార్, ఎస్ఐ వి మహేష్ మృతదేహాన్ని పరిశీలించారు. భార్య ఎలిశెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు

(మొదటిపేజీ తరువాయి)

15 మండలాలను (బ్లాక్స్) కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. వాటిలో ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం మండలం కూడా ఉన్నది. ఈ మండలంలో 2023 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ (ఏబిపి) ప్రారంభమైంది. ఈ బ్లాక్ లోని ప్రజల ఆరోగ్య స్థితిగతులు, ముఖ్యంగా చిన్నారులు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ, భూసార పరీక్షలు నిర్వహించి సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేయడం, స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు లభిస్తున్న రివాల్వింగ్ ఫండ్ వంటి ఇండికేటర్స్ ను ప్రామాణికంగా నిర్ధారించింది. ఈ విభాగాలలో అద్భుతమైన పురోగతి సాధించడం ద్వారా రాష్ట్రంలోనూ, కేంద్రస్థాయిలోనూ ఎర్రగొండపాలెం బ్లాక్ కు ప్రత్యేక గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం బంగారు పతకాన్ని అందించింది. కార్యక్రమంలో సిపిఓ సుధాకర్ రెడ్డి, డిఎం,హెచ్ఓ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.నారాయణ, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ, యర్రగొండపాలెం ఎంపిడిఓ (యాస్పిరేషనల్ బ్లాక్ నోడల్ ఆఫీసర్) శ్రీనివాసులు పాల్గొన్నారు.

గిరిజనుల భూ సమస్య పరిష్కరించాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య వినతి

ప్రజాశక్తి - బాపట్ల

బల్లికురవ మండలంలోని కూకట్లపల్లి గ్రామ గిరిజనుల భూ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్‌ను కోరారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లో కూకట్లపల్లిలోని 337 ఎకరాల అటవీ భూమిని డి ఫారెస్ట్ చేసి గిరిజనులు, దళితులు, మాజీ సైనికులకు ప్రభుత్వం పంపిణీ చేసిందని తెలిపారు. ఆ గ్రామంలోని 50 ఎస్టీ యానాదుల కుటుంబాలకు పట్టాలు ఇచ్చారని తెలిపారు. అప్పటి నుండి ఆ భూమి వారి స్వాధీనంలోనే ఉందని తెలిపారు. ఈ ఏడాది భూమిని బాగు చేసుకునేందుకు పేదలు తమ భూముల్లో రాళ్ళు, తుప్పలు తీస్తుండగా అటవీ అధికారులు ఈ భూమిలోకి రావడానికి వీలు లేదని బెదిరిస్తున్నారని అన్నారు. ట్రాక్టర్లు వస్తే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు. దీంతో ఆ భూముల్లో దుక్కులు దున్నాడానికి, చదును చేయడానికి ట్రాక్టర్ యజమానులెవరు ముందుకు రావడం లేదని తెలిపారు. దీనిపై గత నాలుగు నెలలుగా అనేక దఫాలు జిల్లా అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం లేదని తెలిపారు. తక్షణమే కలెక్టర్ స్పందించి సమస్య పరిశీలించి పేద గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. ఫారెస్ట్ అధికారుల బెదిరింపుల నుండి పేదలను ఆదుకోవాలని అన్నారు. గిరిజనులు సాగుచేసే భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు కొత్తగా ఇచ్చి ఆన్‌లైన్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని గంగయ్య కోరారు.


కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న గంగయ్య


నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు

విత్తన బిల్లు ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - మార్టూరు

రైతుల ప్రయోజనాలు దెబ్బతీసేలా కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విద్యుత్, విత్తన బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని రైతు సంఘం, సిఐటియు జిల్లా నాయకులు కందిమళ్ళ రామ కోటేశ్వరరావు, బత్తుల హనుమంతరావు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు స్థానిక స్టేట్ బ్యాంక్ సెంటర్లో రెండు బిల్లులకు సంబంధించిన ప్రతులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విత్తన కంపెనీల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా ప్రవేశపెట్టిన ఈ బిల్లుల వల్ల నకిలీ విత్తనాల మార్కెట్లోకి వచ్చి రైతులకు నష్టం చేస్తాయని అన్నారు. పంటలు దెబ్బతింటాయని అన్నారు. రైతులకు ఎలాంటి పరిహారం చెల్లించే బాధ్యత ఆ కంపెనీలు తీసుకోవని అన్నారు. రాష్ట్రాల హక్కులు హరించేలా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని తన గుప్పిట్లోకి తీసుకోవడం దారుణమని అన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చిన ఫెడరల్ విధానాన్ని ఉల్లంఘించడం అత్యంత దుర్మార్గమని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, బోడెపూడి సూరిబాబు, ఎనికపాటి రాంబాబు, మోహనరావు, శేషాద్రి, వీర రాఘవరాజు పాల్గొన్నారు.


అబాకస్ పోటీలకు ఎంపికైన విద్యార్థి షేక్ షోయబ్

అబాకస్‌కు ఎంపికైన విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి - కర్లపాలెం

ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో జరిగిన జోనల్ స్థాయి అబాకస్ పోటీల్లో శ్రీ భార్గవి హై స్కూలుకు చెందిన 2వ తరగతి విద్యార్థి షేక్ షోయబ్ స్టార్ జూనియర్ స్థాయిలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల సెక్రటరీ పేరాల వెంకట సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల్లో విద్యార్థి షోయబ్‌ను సోమవారం అభినందించారు. షోయబ్‌ను ప్రోత్సహించిన అతని తల్లిదండ్రులు షబ్బీర్, యాస్మిన్ సుల్తానాను దృశ్యాలువాలతో ఘనంగా సత్కరించారు. షోయబ్‌ను ఉత్తమ ప్రతిభను కనబరిచే విధంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలు మార్పు బేబీని అభినందించారు. పాఠశాల నుండి పోటీల్లో పాల్గొన్న మరో 11మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. జనవరిలో జరిగే అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు దివ్య, సాహితి, సత్యవతి, లక్ష్మీప్రసన్న, రిజ్వానా, ప్రేమావతి, నవీన్, చక్రవర్తి, సునీత, నాగమ్మ పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదు వేదికలో వినతి

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక తహశీల్దారు నందు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఒక అర్జీ వచ్చినట్లు తహశీల్దారు కె రవికుమార్ తెలిపారు. మండలంలోని పూనూరుకు చెందిన అచ్చి వెంకటేశ్వర్లు తనకు నివేశ స్థలం కావాలని కోరుతూ అర్జీ ఇచ్చినట్లు చెప్పారు. ప్రజా పిర్యాదుల వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తక్షణ పరిష్కార సమస్యలు పరిష్కరించి, ఇతర సమస్యలు విచారించి పరిష్కరిస్తామని తెలిపారు. హౌసింగ్ అధికారి రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ చైతన్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, పిఆర్ ఎఇ ఆనందరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - బట్టిప్రోలు

ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్ కోరారు. వేమూరులో సోమవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభలు తిరుపతి నగరంలో డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 12న విద్యార్థి ర్యాలీ ఇందిర మైదానంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు వేలాదిగా విద్యార్థులు తరలి రావాలని కోరారు. మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి 1500 మందిని ఎంపిక చేయబడిన ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు, విద్యారంగ అభివృద్ధికి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నెర కావస్తున్న నేటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఫీజు రీయింబర్స్ బకాయిలు, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని కోరారు. తల్లికి వందనం తల్లికి పేరుతో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల కాతాల్లో డబ్బులు పడలేదని అన్నారు. వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. హాస్టల్ మెస్ ఛార్జీలు పెంచాలని కోరారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తన శాఖ మినహా అన్ని శాఖల పనులు చేస్తున్నారని ఆరోపించారు. విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసారని అన్నారు. యువగళం పాదయాత్రలో తను ఇచ్చిన హామీల అమలు కోసం ఆలోచించడం లేదన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, జూనియర్, డిగ్రీ కళాశాలల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఈ సమస్యలన్నింటిపై మహాసభల్లో చర్చిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వైద్య కాలేజీల సీట్ల అమ్మకాన్ని వ్యతిరేకించి నేడు అధికారంలోకి వచ్చాక వైద్య కాలేజీలనే ప్రైవేటు వ్యక్తులకు అమ్మడానికి సిద్ధమైందని పేర్కొన్నారు. జిఒ నెంబర్ 117 రద్దుచేసి స్కూల్స్ మూసివేత ఆపుతామని చెప్పిన మాటలు ఎన్నిక హామీగానే మిగిలి పోయాని అన్నారు. రాష్ట్రంలో పేరుకుపోయిన విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మహాసభల్లో తీర్మానాలు చేసి భవిష్యత్తు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రతినిధులతో పాటు అఖిలభారత నాయకత్వం, విద్యా మేధావులు పాల్గొంటారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ తనేష్, కో కన్వీనర్ జస్వంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు సూరి, చైతన్య, సురేష్ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు


సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - చుండూరు

అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది, చికిత్సకు అయిన ఖర్చులను శాసన సభ్యులు నక్క ఆనందబాబు సిఫార్సుతో మంజూరైన నిధులను లబ్దిదారులకు సోమవారం ఎంఎల్ఎ నక్క ఆనందబాబు అందజేశారు. చికిత్స కోసమైన బిల్‌ను చుండూరుకు చెందిన ఉయ్యూరు నాగమల్లేశ్వరికి రూ.25,437, గుమ్మడి నాగలక్ష్మికి రూ.20,795, ఏటుకూరి జయనందంకు రూ.7,776, మోదుకూరుకు చెందిన భీమవరపు బ్రహ్మారెడ్డికు రూ.37,114, తమ్మా చంద్రశేఖరరెడ్డికి రూ.8,687, పెనుగుదురపాడుకు చెందిన దేవరకొండ ఏడుకొండలుకు రూ.25,905, వేజెండ్ల సాంబశివరావుకు రూ.62,038, వలివేరుకు చెందిన ఆరమల్ల వీరారెడ్డికి రూ.46,051, గానేపల్లి ప్రజ్ఞశ్రీకి రూ.37,627, ఎడ్లపల్లి గ్రామంకు చెందిన వల్లేపు కోటేశ్వరమ్మకు రూ.25,541, అలపాడు గ్రామంకు చెందిన గోగరాజు బాలభాస్కర్‌కు రూ.34,228 కలిపి మొత్తం రూ.3,31,199 విలువైన చెక్కులు అందజేశారు.

నకిలీ విత్తనాలతో నష్టపోయాం

ప్రజాశక్తి - బాపట్ల

నకిలీ విత్తనాలతో నష్టపోయామని కారంచేడు మండలం కుంకలమర్రుకు చెందిన షడ్రక్ అనే రైతు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ గ్రామంలో ఎర్ర చైతన్య అనే విత్తనాల షాపులో విత్తనాలు కొనుగోలు చేశామని అన్నారు. నకిలీ విత్తనాలతో వ్యవసాయం చేయడంతో సక్రమంగా విత్తనాల మొలకలు రాక ఈ వ్యవసాయ సీజన్ నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు పరిశీలించి నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు. చైతన్య అనే విత్తనాల డీలర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతుల తరపున మాట్లాడిన వారిలో జి చార్వాక, కొచ్చర్ల వినయ్ రాజు, కొమ్ముతోటి కిరణ్ కుమార్, జెట్టి కాజావలి, టి యోహాను, కె నాగరాజు ఉన్నారు.


నష్టపోయిన రైతులతో ప్రజాసంఘాల నాయకులు



గెలుపొందిన సెయింట్ ఆన్స్ విద్యార్థులు

జెఎన్‌టియు విజేతలుగా సెయింట్ విద్యార్థినులు

ప్రజాశక్తి - వేటపాలెం

కాకినాడ జెఎన్‌టియు సెంట్రల్ జోన్ వాలీబాల్ పోటీల్లో స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల జట్టు విన్నర్స్ నిలచినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఆర్‌కె ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన కాకినాడ జెఎన్‌టియు సెంట్రల్ జోన్ మహిళా వాలీబాల్ పోటీల్లో తమ కళాశాల జట్టు విన్నర్స్‌గా నిలచినట్లు ప్రిన్సిపాల్ డాకె జగదీష్ బాబు తెలిపారు. ఫైనల్ పోటీల్లో గుంటూరు సెయింట్ మేరిస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టుతో తలపడి విన్నర్స్‌గా నిలచినట్లు పిడి అన్నం శ్రీనివాసరావు తెలిపారు. మహిళా వాలిబాల్ జట్టులో ఎంసిఎ నుండి సిహెచ్ సుష్మ, డి నిషిత, కె ఉమా మహేశ్వరి, వై భూమిక, ఎంబిఎ విభాగం నుండి కె పూజిత, ఎంటెక్ విభాగం నుండి కె అనిత, సివిల్ ఇంజినీరింగ్ విభాగం నుండి కె హారిక, సైబర్ సెక్యూరిటీ విభాగం నుండి వి మానస, ఐఓటి విభాగం నుండి బి ప్రవల్లిక ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. విన్నర్స్‌గా నిలిచిన జట్టును అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలం కోసం వినతి

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని కొనికి గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని కేటాయించాలని తహశీల్దారు ఎంఎస్‌వి శ్రీనివాసరావుకు విద్యుత్ అధికారి జె రామకృష్ణ సోమవారం వినతి పత్రం అందజేశారు. అందుకు సంబంధించిన వివరాల దస్త్రాలు అందించారు. మండలంలోని కొణికి గ్రామానికి 32 కెవి సబ్‌స్టేషన్ మంజూరైందని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి నిధులు కూడా మంజూరైనట్లు తెలిపారు. టెండర్లు త్వరలో పిలవనున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంతంలో విద్యుత్ లో వోల్టేజి సమస్య తీరనుందని తెలిపారు. త్వరలో స్థలం పరిశీలించి అప్పగించనున్నట్లు తహశీల్దారు తెలిపారు.

ఈపురుపాలెం స్ట్రెయిట్‌కట్

సమస్యకు పరిష్కారం ఎప్పుడో..?

వాడరేవు మాజీ సర్పంచి ఎరిపిల్లి రమణ

ప్రజాశక్తి-బాపట్ల

ధర్నాలు, ఆందోళనలు చేసినా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు మారుతున్నా ఈపురుపాలెం స్ట్రెయిట్‌కట్ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని వాడరేవు మాజీ సర్పంచి ఎరిపిల్లి రమణ అన్నారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లే పడవల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్న ఈపురుపాలెం స్ట్రెయిట్‌కట్ సమస్యతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకారుల సమస్య పరిష్కరించాలని కోరుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ చీరాల మండలంలోని వాడరేవు-ఈపురుపాలెం సరిహద్దులో ఉన్న ఈపురుపాలెం స్ట్రెట్‌కట్ కాలువ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీమౌత్ సమస్యపై కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్నా ఎటువంటి చర్యలు చేపట్టలేదని వాపోయారు. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదని తెలిపారు. మత్స్యకారులు ఉపాధిని దెబ్బతీసే విధంగా అధికారులు


కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న మత్స్యకారులు

వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ స్థాయి అధికారి తలుచుకుంటే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారమయ్యేదన్నారు. జిల్లా కలెక్టర్ సైతం ఈ సమస్య పరిష్కారానికి ముందుకు రాకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమస్యపై అధికారులు ఇచ్చిన లిఖితపూర్వక హామీలు సైతం నీటిమీద రాతలుగా మిగులుతున్నాయన్నారు. ఇప్పటికైనా ఈపురుపాలెం స్ట్రెట్‌కట్‌కు పూర్వం ఉన్న స్థితి కల్పించి మత్యకారులను ఆదుకోవాలని కోరుతున్నారు. కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు గంగిరి ఏసుబాబు, వై. బాబ్జి, పీక్కి సూరిబాబు పాల్గొన్నారు..

ఛలో ఢిల్లీకి తరలిన పెన్షనర్ల ప్రతినిధులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పెన్షన్ హక్కుల పరిరక్షణ కోసం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సనల్స్ సంఘం చేపట్టిన జాతీయ స్థాయి పోరాటంలో భాగంగా ఈ నెల 9, 10 తేదీల్లో ఢిల్లీలో జరుగనున్న సమావేశం, అనంతరం జంటర్ మంటర్ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి ప్రకాశం జిల్లా ప్రతినిధుల బృందం ఢిల్లీకి బయల్దేరింది. సోమవారం నాడు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు నేతత్వంలో బివి రావు, యల్లమందారెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డి, కె.సంజీవరావు, ఎం.అంజయ్య, బివి రమణయ్య, ఎస్కే జానీబాషా, ఎస్కే ఆంజనేయులు, అల్లడి సుబ్బారావు, వి.రామలింగారెడ్డి తదితరులు ఈ బృందంలో ఉన్నారు. పెన్షనర్ల



ఢిల్లీకి బయలుదేరిన పెన్షనర్ల ప్రతినిధులు

జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని సంఘం డిమాండ్ చేస్తోంది. కనీస ఇపిఎఫ్ పెన్షన్ రూ.9 వేలతో పాటు డిఎ ఇవ్వాలని, అర్హులందరికీ హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని, వయోవద్ధులకు సరైన ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం హామీ అమలు చేయాలని సంఘం నేతలు స్పష్టం చేశారు.

ఆర్థిక అక్షరాస్యత పెంపుదలపై 'మాగుంట' ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ మహిళల ఆర్థిక అక్షరాస్యత పెంపుదలకు పెట్టిన నివేశన్ దీదీ కార్యక్రమ లక్ష్యాలు,భవిష్యత్ ప్రణాళికపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ శాఖ మంత్రి హర్ష్ మల్హోత్రా సమాధానమిస్తూ దేశంలో గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల మహిళలకు ఆర్థిక నిర్ణయాలు, మోసాల నివారణ, డిజిటల్ బ్యాంకింగ్, పొదుపు పెట్టుబడులపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా నివేశన్ దీదీ- దశ కార్యక్రమాన్ని ప్రభుత్వం 2025 ఏప్రిల్ 7న ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల కోసం మహిళలే నిర్వహిస్తారని, అంగన్వాడి సెంటర్లు, స్వయం సహాయక బందాల సెంటర్లు, పంచాయితీలు మరియు మహిళా మండళ్ళ లో అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాలు,క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు.

తక్కువ ధరకే నాణ్యమైన ఇన్‌పుట్లు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కల్లుడి సంస్థ అందిస్తున్న శిక్షణలను ఎఫ్‌పిఒల బోర్డు సభ్యులు, సిబ్బంది పూర్తిగా అమలు చేస్తేనే రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్లు తక్కువ ధరలకు అందేలా మార్గం సుగమం అవుతుందని డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ టీ నారాయణ అన్నారు. సోమవారం రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతం కోసం టిటిడిసిలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో నారాయణ మాట్లాడారు. ఎఫ్‌పిఒల ఆర్థిక సహాయానికి బ్యాంకులు, సిఐఎఫ్ నిధులు వినియోగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కె.అర్జున్ నాయక్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉన్న రుణాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. హార్టీ కల్చర్ ఏడీ గోపీనాథ్ మాట్లాడుతూ రైతులకు హార్టికల్చర్ విభాగం అందించే సబ్సిడీ స్కీములపై అవగాహన కల్పించారు. రైతులు ఈ అవకాశాన్ని తప్పక ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమం లో లీడ్ బ్యాంకు మేనేజర్ రమేష్, నాబార్డ్ అధికారులు పాల్గొన్నారు.

నళిని మృతి కేసులో

నిందితులను కఠినంగా శిక్షించాలి

రిమ్స్ వద్ద దళిత, ప్రజాసంఘాల ఆందోళన

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు కబాడీపాలెంకి చెందిన యువతి మైలారి నళిని మృతి కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. మైరాల నళిని అనుమానాస్పద మృతిని ఎస్‌సి, ఎస్టీ చట్టం ప్రకారం బలవన్మరణ కేసుగా నమోదు చేయాలని కోరుతూ సోమవారం ఒంగోలు రిమ్స్ వద్ద దళిత, ప్రజా సంఘాల నేతలు ఆందోళన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ మరణించిన యువతి ఎస్‌సి మాల కులస్తురాలని, ఆమె బలవన్మరణానికి కారణమైన వ్యక్తి బిసి కులస్తుడని సూసైడ్ నోట్ రూపంలో స్పష్టమైన సాక్ష్యం ఉన్నప్పటికీ, పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు ఎలా నమోదు చేస్తారని మండిపడ్డారు. సీఐ హై డ్రామాకు అధికార పార్టీ నేతలు దర్శకత్వం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. కలెక్టర్, ఎస్పీలు నళిని కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. నళిని బంధువులు, కబాడీపాలెం వాసులు పెద్దఎత్తున రిమ్స్ వద్దకు చేరుకొని ఆందోళన చేశారు. నళినీ కేసులో నిజాలను సమాధి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. దీంతో ఒంగోలు టుటౌన్ పోలీసులు మైలారి నళిని మరణాన్ని తొలుత అనుమానాస్పద మృతిగా నమోదు


ఆందోళన చేస్తున్న దళిత, ప్రజాసంఘాల నాయకులు

చేసినప్పటికీ, తరువాత సెక్షన్ ఆల్టర్ చేశారు. క్రైమ్ నెంబర్ 166 /2025 బిఎన్ఎస్ సెక్షన్లు 108, ఎస్సీ ఎస్టీ యాక్ట్ సెక్షన్ 3 (2) 5 వేశారు. టూ టౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు ఆల్టర్ ఎఫ్ఐఆర్ కాపీని కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తున్న నళిని కుటుంబ సభ్యులు, దళిత నాయకులు, కబాడీపాలెం వాసులకు అందజేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, ఐద్వా జిల్లా కార్యదర్శి కే. రమాదేవి, ఒంగోలు పట్టణ కార్యదర్శి జి. ఆదిలక్ష్మి, రాజేశ్వరి, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, దళిత సంఘాల జాతీయ ఐక్యవేదిక నాయకుడు డాక్టర్ చప్పిడి వెంగళరావు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, మాజీ కౌన్సిలర్ కట్టా సుధాకర్, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ కుమార్, ముప్పవరపు గోపి పాల్గొన్నారు.

దాడికి పాల్పడ్డ

దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

ఐద్వా డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నగరంలో దళిత మహిళపై చోటుచేసుకున్న దారుణ దాడిని ఖండిస్తూ, బాధ్యులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం నెహ్రూ కాలనీలోని బాధిత మహిళ దార్ల మాధురిని ఐద్వా బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ ఇళ్లల్లో పనిచేసుకుని జీవించే మహిళ అయిన మాధురి, స్థానికంగా నివసించే ఒక కుటుంబం వద్ద రూ.20 వేలు అప్పు తీసుకుని, నెలకు 2,000 చొప్పున సకాలంలో చెల్లిస్తోందని వివరించారు. అయితే రెండు నెలలు ఆలస్యమైనందుకు ఆ కుటుంబం ఆమెను అమానవీయంగా వీధుల్లో ఈడ్చుకుంటూ వెళ్లి దాడి చేయడం పాశవికచర్యగా పేర్కొన్నారు. అత్యంత దారుణంగా దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒక దళిత మహిళను ఇతర కులాలకు చెందిన వ్యక్తులు దూషిస్తూ, కట్టేసి దాడి చేయడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక సమాజంలో ఇటువంటి అనైతిక దాడులకు పాల్పడటం సభ్య సమాజానికి మాయని మచ్చగా పేర్కొన్నారు. బాధితురాలికి ప్రభుత్వం పూర్తి భరోసా ఇవ్వాలని, నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో సహా కఠిన చర్యలు తీసుకోవాలని రమాదేవి డిమాండ్ చేశారు. దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. పరామర్శించిన వారిలో ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి, నగర నాయకురాలు కె రాజేశ్వరి పాల్గొన్నారు.

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రారంభం

- పోటీపడుతున్న 126 మంది విద్యార్థులు
- మూడో సారి ఆతిథ్యం ఇస్తున్న క్విస్ కళాశాల



స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌కు విచ్చేసిన అతిథులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసిటిఈ) జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ – 2025 గ్రాండ్ ఫినాలే స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. 12 రాష్ట్రాల నుంచి 126 మంది ఈ హ్యాకథాన్‌లో పాల్గొంటున్నారని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రిదేవి తెలియజేశారు. దేశవ్యాప్తంగా 60 నోడల్ సెంటర్లు ఉండగా.. అందులో క్విస్ ఒకటిగా ఎంపికైంది. క్విస్ కళాశాల మూడోసారి ఈ హ్యాకథాన్‌కి ఆతిథ్యం ఇస్తుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నెల్లూరు విక్రమ్ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇలాంటి హ్యాకథాన్‌లు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమన్నారు. ఉద్యోగాలు వెతుక్కునే పరిస్థితి కాకుండా, ఉద్యోగాలు ఇచ్చే స్థితికి విద్యార్థులు వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. నిడమానూరి ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూట్ వైస్ ప్రెసిడెంట్ బాచిన చెంచు ప్రసాద్ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం దేశాభివద్ధికి దోహదం చేస్తుందన్నారు. కళాశాలలో విద్యార్థులు అద్భుతమైన ప్రాజెక్ట్ లు చేస్తున్నారన్నారు. అనంతరం ఏఐసిటిఈ ఛైర్మన్ ప్రొఫెసర్ టిజి సీతారామ్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ని వర్చువల్ గా ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఏఐసిటిఈ నోడల్ సెంటర్ ఇంఛార్జ్ డాక్టర్ శతి భార్గవ ఛౌబే, టిసిఎస్ సీనియర్ కన్సల్టెంట్ ప్రతాప్ కొల్లా పర్యవేక్షించారు.

126 మంది పోటీదారులు

స్టార్మ్ ఇండియా హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫినాలె లో క్విస్ నోడల్ సెంటర్ కి నాలుగు ప్రాబ్లమ్ స్టేట్‌మెంట్స్ ఇచ్చినట్లు కన్వీనర్ డాక్టర్ డి. బుజ్జిబాబు తెలియజేశారు. ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్, మెడ్, హెల్త్, బయోటెక్, స్టూడెంట్ ఇన్నోవేషన్ ఆన్ మిస్ లీనియస్, ఎనర్జీ రెన్యూవల్ అండ్ కన్జర్వేటివ్ సిస్టమ్, సస్టైనబులిటి అంశాలపై 126 మంది పోటీ పడుతున్నట్లు తెలియజేశారు. 12 రాష్ట్రాల విద్యార్థులకు క్విస్ కళాశాల ఆతిథ్యం ఇచ్చినట్లు చెప్పారు. వాళ్లంతా 36 గంటల పాటు పోటీలో పాల్గొంటారన్నారు. పోటీల్లో గెలపొందిన వారికి మంగళవారం జరిగే ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామన్నారు. పోటీదారుల కోసం వివిధ సాంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డిపిఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, వివిధ విభాగాల డీన్ లు, విభాగాధిపతులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

చట్ట పరిధిలో అర్జీల పరిష్కారం

డీఎస్పీ జగదీష్ నాయక్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం సిసిఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల రాతపూర్వక అర్జీలను సిసిఎస్ డిఎస్పి స్వీకరించారు. వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. కుటుంబ


అర్జీలు స్వీకరిస్తున్న డీఎస్పీ జగదీష్ నాయక్

కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, ఇతర పలు సమస్యలపై 65 అర్జీలు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో పి.జి.ఆర్.ఎస్ సెల్ మహిళా ఎస్.ఐ లక్ష్మీరాజ్యం ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మట్టి నమూనాలపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8, 9వ తరగతి విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్- 2025 పైన మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్ష, వాటి ఆవశ్యకత్త గురించి అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్ఎం పి చాముండేశ్వరి అధ్యక్షత వహించారు. స్థానిక ఎఒ కె వెంకట కృష్ణ విద్యార్థులకు భూమి ఆరోగ్యం, భూసార పరీక్ష, భూ సారం ప్రాముఖ్యత, ఏఏ పంటలకు ఎంతెంత ఎరువులు వేయాలో భూసార పరీక్ష ద్వారా తెలుసుకోవొచ్చని విద్యార్థులకు వివరించారు. బాపట్ల ప్రాంతీయ భూసార పరీక్ష కేంద్రం ఎఒ బి అంజిరెడ్డి మట్టి నమూనాల సేకరణ విధానం, సేకరించేటప్పుడు తీసుకోవాల్సిని జాగ్రత్తలు, భూ సార పరీక్ష వలన కలిగే ప్రయోజనాలు, పరీక్ష ద్వారా 12 రకాల సూచికలైన నేల స్వభావం, ఉదజని, లవణ సూచిక, సేంద్రీయ కర్బనం, వివిధ పోషకాల లభ్యతైన లభ్య నత్రజని, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం, సల్ఫర్,



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జింక్, ఐరన్, మాంగనీస్, రాగి గురించి వివరించారు. పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం గురించి తెలిపారు. పాఠశాల విద్యార్థులు గ్రూపుగా ఏర్పాటై సాయిల్ హెల్త్ కార్డ్ మొబైల్ యాప్ ఉపయోగించి పాఠశాలకు దగ్గరలోని రైతుల పోలాల నుండి మట్టి నమూనాలు సేకరించాలని, 50 మంది రైతులను రిజిస్టర్ చేసి వారి పోలాల జియో కో ఆర్డినేట్స్ తోపాటు కోడ్‌ను స్కాన్ చేసి తదుపరి కిట్ ద్వారా ఆ 50 మంది రైతుల నమూనాలు పరీక్ష చేసి వాటి ఫలితాలు మొబైల్ యాప్‌లో పొందు పరచాలని, విశ్లేషణ కార్డులను ఆ రైతులకు ఇచ్చి ఆ ఫలితాల ఆధారంగా ఎరువుల వాడడంలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. తద్వారా రైతులు పంటలు పండించేటప్పుడు ఎరువులు వినియోగించే పెట్టుబడి పెట్టుబడి ఖర్చు తగ్గటంతో పాటు భూమి ఆరోగ్యం, భూసారం పెంపొందుతుందని తెలిపారు. ఆత్మ బిటిఎం పాలడుగు శేషారావు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే భూమి, భూ ఆరోగ్యం, పోషకాల లభ్యత పట్ల అవగాహన పెంచుకొని తల్లి దండ్రులకు చెప్పి పంటలు పండించేటప్పుడు భూసార పరీక్ష చేయించు కోవాలని అన్నారు. పోషకాల లోపాన్ని సవరించు కోవటంతో పాటుగా రసాయన ఎరువుల వాడకం తగ్గించి, పెట్టుబడి ఖర్చు తగ్గించేలా అవగాహన పొంది ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో సామజిక శాస్త్ర టీచర్ ఎం మరియ కుమారి, ఆత్మ ఎటిఎం రామిరెడ్డి, విఎఎ ఎస్‌కె సుభాని పాల్గొన్నారు.



ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ప్రమాద సూచికల ఏర్పాటు

ప్రజాశక్తి - కారంచేడు

కారంచేడులో ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతంలో ఎస్ఐ ఖాదర్ భాష ఆధ్వర్యంలో ప్రమాద సూచికలు సోమవారం ఏర్పాటు చేశారు. కారంచేడు కాలువ సెంటర్ నుంచి చీరాల వచ్చే ప్రధాన రహదారిలో మలుపు ఎక్కువగా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చే వరకు కనిపించడం లేదు. దీంతో గత కొన్నేళ్లుగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎస్ఐ ఆధ్వర్యంలో రహదారికి రెండువైపులా పసుపు రంగు చారలు ఉండే విధంగా రహదారిపై ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు. ఇటీవలే ఇదే ప్రాంతంలో ఆటోలో వెళ్తున్న భార్యా, భర్తలు మృతి చెందిన ఘటన నేపథ్యంలో స్పందించిన ఏర్పాటు చేయడంలో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో ప్రస్తుతం ఏర్పాటు చేసిన పసుపు రంగు చారలతో పాటు చిన్న స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే వేగంగా వచ్చే వాహనాలు వాటి వేగాన్ని తగ్గించుకొని నెమ్మదిగా వెళ్లే అవకాశం ఉంటుందని అంటున్నారు.




యాప్ ప్రారంభిస్తున్న వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్

యాప్ వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం కల్పించడం, పార్టీ కార్యక్రమాలు మరింత సమగ్రంగా ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా రూపొందించిన కోటి సంతకాలు ఆన్‌లైన్ అప్లికేషన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు కోరారు. మండలంలోని రామకృష్ణాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో యాప్‌ను మొబైల్ ద్వారా ఆయన ప్రారంభించారు. డిజిటల్ ప్లాట్‌ఫాంల ద్వారా ప్రజలతో మరింత చేరువ అవుతూ ప్రతి ఇంటి సమస్య నేరుగా వైసిపి అధినాయకత్వానికి చేరవేయడం యాప్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు యాతం మేరిబాబు, హచ్ రమేష్, వాసు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి - అద్దంకి

అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదని, మన రక్తదానం మరొకరి ప్రాణాలు కాపాడుతుందని రోటరీ బాధ్యులు అన్నారు. రక్త హీనతతో బాధపడుతున్న దామావారి పాలెంకు చెందిన ఆకుల వెంకట సుబ్బమ్మకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అత్యవసరమని వైద్యులు తెలుపగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు రక్తదానం చేశారు. ఇది రోటరీ ఆధ్వర్యంలో 458వ రక్తదానమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి అలహరి హరి ప్రసాద్, సింగరకొండ దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు చుండూరి మురళి సుధాకరరావు, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, గూడా లక్ష్మీరెడ్డి తదితరులు తమ్మన శ్రీనివాసరావును అభినందించారు.

ఎన్‌జిఒ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - అద్దంకి

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ తాలూకా యూనిట్ నూతన కార్యవర్గాన్ని స్థానిక ఎన్‌జిఒ భవన్‌లో సోమవారం ఎన్నుకున్నారు. నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఒక్కొక్క పోస్టుకు ఒక్కో అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి, చీరాల తాలూకా అధ్యక్షులు సిహెచ్ శేషు బాబు ప్రకటించారు. అద్దంకి తాలూకా యూనిట్ నూతన కార్యవర్గ అధ్యక్షులు జి కిరణ్ కుమార్, సహధ్యక్షులు డాక్టర్ పి వెంకట కిరణ్, ఉపాధ్యక్షులు ఎన్ అర్జునరావు, ఆర్ అమరనాథ్, ఎ నాగేశ్వరరావు, కె శ్రీనివాసరెడ్డి, మహిళా ఉపాధ్యక్షులు వై అనురాధ, కార్యదర్శి టి రమేష్ బాబు, కార్యనిర్వహక కార్యదర్శి కె రవి కుమార్, సంయుక్త కార్యదర్శులు జి సుబ్బారావు, పి ప్రదీప్ కుమార్, డి బుజ్జిబాబు, ఎస్‌కె అబ్దుల్ సత్తార్, మహిళా సంయుక్త కార్యదర్శి బి శ్రీవాణి,



ఎన్‌జిఒ అసోసియేసన్ నూతన కార్యవర్గం

కోశాధికారి జి ఏడుకొండలు, సభ్యులు పి నాగ మోహనరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. సహాయ ఎన్నికల అధికారిగా దాస్, పరిశీలకులు రమేష్ వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ పి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు శరత్ బాబు, బాపట్ల జిల్లా కన్వీనర్ ప్రసాద్, ప్రకాశం జిల్లా కార్యదర్శి ఆర్‌సిహెచ్ క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలో నగదు మాయం

ప్రజాశక్తి - ఇంకొల్లు

బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉన్న తన సేవింగ్స్ ఖాతాలో డబ్బులు తన ప్రమేయం లేకుండా డ్రా అయిపోయాయని ఇంకొంల్లుకు చెందిన ఉప్పలపాటి రమేష్ రాజు ప్రజాశక్తికి సోమవారం తెలిపారు. ఇంకొల్లుకు చెందిన కెవిఎన్ఆర్ గార్డెన్స్‌కు చెందిన ఉప్పలపాటి రమేష్ రాజుకు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సేవింగ్స్ ఖాతా ఉంది. అందులో రూ.7143 నగదు నిల్వ ఉందని, తన ప్రమేయం లేకుండా తన ఖాతాలో డబ్బులు రూ.7వేలు డ్రా అయినట్లు మెసేజ్ వచ్చిందని తెలిపాడు. అందుకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌ను కలువగా ఇటీవల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నట్లు తెలిపారు. మీ ఖాతా సైబర్ నేరగాళ్లకు గురైందని తెలిపాడని అన్నారు. జాతీయ సైబర్ నేరం పోర్టల్ బ్యాంకు వారు ఫిర్యాదు నమోదు చేశారని తెలిపారు. త్వరలో మీ డబ్బులు మీ ఖాతాలో వచ్చేలా చేస్తామని బ్యాంకు అధికారులు తెలిపారని రమేష్ తెలిపారు. సైబర్ పోర్టల్‌లో రిజిస్టరైన కేసు నెంబరు ఇచ్చి ఇంకొల్లు స్టేషన్‌లో కలవమన్నారని తెలిపారు. సైబర్ నేరం నమోదైన వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు సంబంధించిన ఫోన్ నెంబర్, ఫిర్యాదు ఆధారంగా విచారణకు వచ్చిందని తెలిపారు. దీంతో ఎస్ఐ జి సురేష్‌ను సైబర్ కేసు నెంబరు తీసుకొని సంప్రదించాడని తెలిపారు. త్వరలో విచారించి తన ఖాతాకు డబ్బులు జమ అయ్యేలా చూస్తామని చెప్పాడని తెలిపారు. సామా న్యుల ఖాతాలు కూడా సైబర్ నేరానికి గురికావటం బ్యాంకు ఖాతాలున్న సామాన్యులకు ఆందోళన కలిగించే విషయమని అన్నారు. బ్యాంకులు పై స్థాయిలోనే తమ యాప్‌లు ఖాతాదారుల ఖాతా నెంబర్లు సైబర్ నేరానికి గురికాకుండా, ఆ యాప్‌లో సైబర్ నేరగాళు చొరబడకుండా జాగ్రత్తగా బ్యాంకు వారే నియంత్రించాల్సిన అవసరం ఉందని ఖాతాదారులు అంటున్నారు.

ఎఆర్‌టి సెంటర్ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - అద్దంకి

నియోజకవర్గంలోని హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, రోజువారి వాడుకునే మందులు అందుబాటులోకి తీసుకురావాలనే మంచి ఉద్దేశంతో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఎఆర్‌టి సెంటర్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంజూరు చేయించారని, హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎయిడ్స్ నియంత్రణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి అంకినీడు ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రారంభించబోయే ఎఆర్‌టి సెంటర్ గదులను పరిశీలించారు. వసతులు పరిశీలనకు హెల్త్ సెంటర్‌ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎఆర్‌టి సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులు సుదూర ప్రాంతమైన ఒంగోలుకు వెళ్లి మందులు తెచ్చుకునే పరిస్థితి ఉండదని అన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులు దూర ప్రయాణం కారణంగా మందులు సక్రమంగా తెచ్చుకోకుండా ఎఆర్‌టి మందులు మధ్యలోనే నిలిపివేస్తూ రోగ నిరోధక శక్తి తగ్గిపోయి మృత్యువాత పడుతున్నారని అన్నారు. ఇక్కడే ఎఆర్‌టి సెంటర్ ఏర్పాటు చేయడం వలన 18 నుండి 55ఏళ్ల ప్రతి ఒక్కరు ఏడాదికి ఒకసారి రక్త పరీక్షలు చేసుకోవడం అవసరం ఉందని, తద్వారా వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం ద్వారా వారికి ఏమైనా సుఖ వ్యాధులు గాని, మరేమైనా ప్రాణాంతకమైన వ్యాధులు సోకినాయో తెలుసుకో వాలని, ఎయిడ్స్ బాధితుల వ్యక్తిగత ఆరోగ్య స్థితి తెలుస్తుందని అన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల వ్యక్తిగత గోప్యం అవసరమని, వారి పట్ల



ఆరోగ్య కేంద్రం పరిశీలిస్తున్న పిడి అంకినీడు ప్రసాద్

వివక్షత చూపించకూడదని తెలిపారు. ఇక్కడ పరిశీలించిన వసతులను ఎయిడ్స్ నియంత్రణ సంస్థ పిడి డాక్టర్ నీలకంఠారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అనుమతితో జనవరి 15లోపు ఎఆర్‌టి సెంటర్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎఆర్‌టి సెంటర్‌కు ఫర్నిచర్‌ను హెల్ప్ సంస్థ సమకూర్చుతున్నట్లు బివి సాగర్ పేర్కొన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులపట్ల వివక్ష పాటించకూడదని చెప్పారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా జీవిత కాలం పొడిగించుకోవచ్చని అన్నారు. అందుకు అనుగుణంగా వైద్యం రంగంలో వస్తున్న మందులు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఎఆర్‌టి సెంటర్లను వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ కె వాహిళా చౌదరి, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెల్ప్ టిఐ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్, ఎంఈ ఎ నాగార్జున, దిశా క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ ఎం చైతన్య కుమార్, షేర్ ఇండియా పిఒ ఎస్‌కె అమీన్, ఐసిటిసి కౌన్సిలర్ రమేష్, ఓబులురెడ్డి, హెల్ప్ టిఐ ప్రోగ్రాం మేనేజర్ డి దుర్గా సురేంద్ర, డిఆర్‌పి స్వరూప్ కుమార్, హెల్ప్ టిఐ ఔట్ రీచ్ వర్కర్లు పి దుర్గా భవాని పాల్గొన్నారు.

విజయవాడకు బస్సు ప్రయాణ సేవలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఒంగోలు డిపో నుండి విజయవాడకు ఐదు బస్సులు ఇంకొల్లు మీదుగా ఏర్పాటు చేశారు. ప్రతి గంటకు ఒక బస్సు ఏర్పాటు చేశారు. ఒంగోలు నుండి ఇంకొల్లులో 7.15, 8.15, 9.15, 10.15, 12 గంటలకు సర్వీసులు ఏర్పాటు చేశారు. విజయవాడ నుండి ఉదయం 5, 5.45, 9.30, 10.30, 3.30, 6.30, 7.30కు బస్సులు బయలు దేరుతాయని అధికారులు తెలిపారు. ఒంగోలు నుంచి నాగులుప్పలపాడు, ఇంకొల్లు, పర్చూరు, నందిపాడు, పత్తిపాడు, గుంటూరు మీదుగా విజయవాడకు వెళ్ళనున్నాయి. విజయవాడ నుంచి ఇదే ప్రాంతాలు కలుపుకుంటూ ఒంగోలుకు రానున్నాయి. ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేయడంలో మంత్రి నారా లోకేష్, ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావు, ఇతర ఉన్నత అధికారులను మన్నే శ్రీనివాసరావు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అధికారులతో స్వయంగా సంప్రదించినట్లు, ప్రయాణికుల సంఘం అధ్యక్షులు లోకేష్ ఇంకొల్లు వచ్చినప్పుడు ఎనర్జీ పత్రం ఆర్టీసీ డిపో ఏర్పాటు, తదితర సమస్యలపై ఇచ్చినట్లు మోహన్ కృష్ణ తెలిపారు. అవకాశాన్ని ప్రయాణికులు ఉపయోగించుకోవాలని కోరారు.




విద్యార్థులతో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

తప్పు చేస్తే తప్పించుకోలేరు

ప్రజాశక్తి - పంగులూరు

తప్పు చేస్తే ఎంతటి వారైనా తప్పించుకోలేరని, మహిళలు, పిల్లలపై నేరాలకు పాల్పడితే శక్తి టీం బృందానికి తెలియజేయాలని, నేరస్తులు ఎక్కడ దాక్కున్న పట్టుకుంటామని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం పోలీసులు తెలిపారు. మండలంలోని ముప్పవరం ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు, శక్తి బృందం కానిస్టేబుల్ కె సుబ్బారావు మాట్లాడారు. ఫోక్సో కేసుల్లో బెయిలు రావడం కష్టమని అన్నారు. శిక్ష ఖాయమని హెచ్చరించారు. నేరాల తీవ్రత, సైబర్ నేరాలు చేసిన, డిజిటల్ ఫుట్ ప్రింట్‌తో గుర్తింపు తప్పదని చెప్పారు. మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రత కట్టుదిట్టం చేయాలని ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలతో శక్తి యాప్ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. శక్తి హెల్ప్ లైన్ సేవలు, శక్తి యాప్ వినియోగం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు, పిల్లలకు పోలీసు సహాయం ఎలా అందుతుందనే విషయం వివరించారు. ప్రమాదం, వేధింపుల భయాందోళనలో ఉన్నప్పుడు తక్షణమే పోలీసులు అందించే సురక్షిత సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఎవరి నుండైనా అనుచిత ప్రవర్తన ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచటం వల్ల కలిగే ప్రమాదాలు, మోసాల గురించి దూరంగా ఉండే మార్గాలు తెలిపారు. కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, హెచ్ఎం ప్రసాదు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చర్చి నిర్మాణానికి విరాళం అందిస్తున్న షాలెం రాజు

చర్చి నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - రేపల్లె

ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మరింత చేరువ కావాలని గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కతేపల్లి షాలెంరాజు కోరారు. మండలంలోని చెన్నుపల్లి వారి పాలెంలో నూతనంగా నిర్మించిన బేతేలు ప్రార్థన మందిరం ప్రతిష్టలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె పరిసర ప్రాంతాల్లో బేతేలు ప్రార్థన మందిరం ద్వారా ప్రజలు క్రీస్తు బోధనలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా చర్చి నిర్మాణంకు రూ.5లక్షల విరాళం అందజేశారు, కార్యక్రమంలో పాస్టర్ ముత్తిరెడ్డి ఎలీషా, వివిధ సంఘాల పాస్టర్లు, గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పొలం వివాదంపై కేసు నమోదు

ప్రజాశక్తి - చిన్నగంజాం

మండలంలోని చింతగుంపల్లిలో పొలం వివాదంపై చీరాల కోర్టులో కేసు నడుస్తుంది. గ్రామానికి చెందిన చేదల్ల వెంకట సత్యనారాయణకు వడ్డె శేఖర్, వడ్డె వీర వెంకట సత్యనారాయణ మధ్య పొలం వివాదంలో గత కొంతకాలంగా చీరాల కోర్టులో కేసు నడుస్తుంది. కేసు విచారణలో ఉండగా ముద్దాయిలైన వడ్డె శేఖర్, వడ్డె వీర వెంకటసత్యనారాయణ, గాజుల మధు వివాదాస్పద పొలంలో వరి నారు వేశారు. విషయం తెలుసుకున్న చెదేళ్ల వెంకట సత్యనారాయణ నారు పోసిన పొలంను వీడియో తీస్తుండగా ముద్దాయిలు వచ్చి అతనిపై దాడి చేసినట్లు బాధితుడు పిర్యాదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. సత్యనారాయణకు కుడి చేతిపైన, మోకాళ్ళపైన గాయాలు కాగా చుట్టుపక్కల వారు వచ్చి 108 ద్వారా ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. హాస్పిటల్ సిబ్బంది సమాచారం మేరకు నమోదు చేసినట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లలో వివక్ష మానుకోవాలి

తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని అశోక్ బాబు వినతి

ప్రజాశక్తి - రేపల్లె

రైతులు పండించిన ధాన్యంకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభించడం లేదని వైసిపి ఇపఖబీఆనక వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మిని కలిసి వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లు నత్తనడక సాగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆయా గ్రామాల తెలుగుదేశం కార్యకర్తలను టెక్నికల్ అసిస్టెంట్, డివిజనల్ అసిస్టెంట్లుగా నియమించటంతో టిడిపి సానుభూతి పరుల ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులపట్ల వివక్ష చూపుతున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధాన్యం తేమ 17శాతంగా ఉన్నందున కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దానిని 22శాతంగా పెంచాలని, దళారుల వ్యవస్థ కూడా అధికారులు కట్టడి చేయాలని కోరారు. అదే విధంగా సకాలంలో రైతుకు యూరియా అందక, తుఫాన్ల వలన కురిసిన వర్షాల కారణంగా దిగుబడి తగ్గినందున ధాన్యం కొనుగోలు నిబంధనలు సరళం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే రైతుల వద్ద నుండి తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోళ్లలో వివక్ష చూపించకుండా ప్రభుత్వం అధికారుల సారధ్యంలో కొనుగోలు కేంద్రాలు నిర్వహించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గాదె శివరామకృష్ణరెడ్డి, భట్టిప్రోలు మండలం కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, పల్లికోన సర్పంచ్ బొల్లేదు ప్రతాప్, పెద్దిశెట్టి రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దీన్, జల్లి జోషీకాంత్, జంగం వాసు, మోర్ల కోటయ్య, చిలకా రత్నబాబు, నూతక్కి జశ్వంత్ రాజ్, చిలుమూరి ప్రశాంత్, పడమటి శ్రీనివాస్(వాసు), వేల్పూరి నాగేశ్వరరావు, పంతగాని నాంచారయ్య ఉన్నారు.



ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేస్తున్న అశోక్‌బాబు

భట్టిప్రోలు అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామంలోని అభివృద్ధి పనులకు రూ.38 లక్షల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ నిధులు మంజూరు చేసినట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. భట్టిప్రోలులో కమ్యూనిటీ భవన నిర్మాణంకు రూ.15 లక్షలు, పంచాయతీ ఆఫీసు దగ్గర వంతెన నుండి లూథరపాల్ ఇంటి వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.13 లక్షలు, భట్టిప్రోలు మార్కెట్ వెనుక జెండా చెట్టు బజారు సిమెంట్ రోడ్డు నిర్మాణంకు రూ.6 లక్షలు, అల్లూరు కాల్వకట్ట మీద సిమెంట్ రోడ్డు నిర్మాణంకు రూ.4 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు ఆ పనులకు టెండర్లు పిలచినట్లు తెలిపారు. ఈ పనులను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా శంఖుస్థాపన చేయించి పనులు ప్రారభించనున్నట్లు తెలిపారు.

అధ్వానంగా దేవరపల్లి రోడ్డు


- నిధులున్న రోడ్డుకు మోక్షం లేదు
- గుంతల మయంగా మారిన రోడ్డు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు
- రోడ్డు మరమ్మతులు, కొత్త రోడ్డు నిర్మించాలి
- గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలి

ప్రజాశక్తి - పర్చూరు

గత కొన్నేళ్లుగా ఆలనా పాలనా లేక దేవరపల్లికి వెళ్లే అర్ అండ్ బి రోడ్డు అధ్వాన్న స్థితికి చేరింది. రోడ్డంతా గుంతల మయంగా మారింది. గ్రావెల్ అంతా పైకి లేవడంతో వాహనాల రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డున వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నారంటే రోడ్డు ఏ విధంగా ఉందో ఊహించుకోవచ్చని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామానికి చెందిన రైతులు పండించిన పంట ఉత్పత్తులు తరలించడానికి గ్రామస్తులు నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాల్సి వస్తుంది. గ్రామానికి వెళ్లడానికి ఈ ఒక్క రోడ్డు మాత్రమే అందుబాటులో ఉంది. సంబంధిత అధికారులు ఈ రోడ్డు మరమ్మతులకు, రోడ్డు అభివృద్ధికి చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు రోడ్డు గురించి పట్టించుకున్న దాఖలు లేవని అంటున్నారు. రాత్రి సమయాల్లో ఈ రోడ్డులో ప్రయాణం చేసే వాహన దారులు ఎక్కడ ప్రమాదానికి గురవుతామోనని భయంతో వాహనాలు నడుపుతున్నారు. కొత్త రోడ్డు ఎప్పటికి నిర్మాణం జరుగుతుందో తెలియదని, ప్రస్తుతం గోతుల మయంగా మారిన రోడ్డుకు కనీస మరమ్మత్తులు చేస్తే ప్రజల ప్రయాణానికి వ్యసులు బాటు కలుగుతుందని గ్రామస్తులు అంటున్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా నిర్మాణానికి చర్యలు చేపట్లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రమైన పర్చూరుకు 5కిలోమీటర్ల దూరంలో గ్రామం ఉంటుంది. ఇప్పుడు నిర్మాణం చేపట్టిన పిడుగురాళ్ళ, వాడరేవు 167ఎ హైవేకు కూత వేటులో అంటే 3కిలోమీటర్ల దూరంలో ఉంది. గతంలో ఈ గ్రామానికి పర్చూరు నుండి ప్రైవేట్ బస్సు తిరిగేది. ప్రజల రాకపోకలకు కొంత సౌకర్యంగా ఉండేది. ప్రైవేట్ బస్సు నిలిచిపోయి చాలా కాలమైంది. అప్పటి నుండి గ్రామంలోకి బస్సు లేక పోవడంతో గ్రామస్తులు వ్యయప్రాసలకోర్చి సొంత వాహనాలు, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణాలు సాగిస్తున్నారు. ఇప్పటివరకు గ్రామానికి ఆర్టీసీ బస్సు తిరగడం లేదంటే అతిశయోక్తి కాదు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. దేవరపల్లి గ్రామ రోడ్డును బాగు చేయడంతో పాటు ఆర్టీసీ బస్సును తమ గ్రామానికి నడపాలని కోరుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. చిలకలూరిపేట డిపో నుంచి ఇనగల్లు వరకు ఒక బస్సు నడుస్తుంది. దేవరపల్లి నుంచి ఇనగల్లు రోడ్డు కూడా బాగుపరిస్తే అడుసుమల్లి వెళ్లడానికి, దేవరపల్లి రావడానికి ఉపయోగ కరంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



గుంతల మయమైన దేవరపల్లి రోడ్డు



సెమీ క్రిస్టమస్ కరపత్రం ఆవిష్కరిస్తున్న నరేంద్ర వర్మ

13న సెమీ క్రిస్మస్ వేడుక

ప్రజాశక్తి - కర్లపాలెం

ఏసు క్రీస్తు మార్గంలోనే ప్రేమ, కరుణ, దయ వుంటాయని తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద సంగుపాలెం క్రీస్తు నిరీక్షణ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సెమీ క్రిస్టమస్ కరపత్రంను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎజ్రా శాస్త్రి సెమీ క్రిస్టమస్ వేడుకలకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మను ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఎల్ వెంకటపతి రాజు, నరసరాజు, దీనబాబు, బర్మా, జాన్ బాబు, చెరుకూరి యాదయ్య పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కొమ్మాలపాడులో సిసి రోడ్డు పనులను శంకుస్థాపనతో ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు టిడిపి నాయకులు సిహెచ్ నాగూర్ తెలిపారు. ఉపాధి హామీ నిధులు రు.20 లక్షలతో 410 మీటర్లు సిసి రోడ్డు పనులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈపాటికే గ్రామంలో రూ.40 లక్షలకు పైగా ఖర్చు చేసి అభివృద్ధి చేశామని అన్నారు. కార్యక్రమంలో సి పాయి మసూద్, కె బుజ్జి, మన్నేపల్లి ఖాదర్ మస్తాన్, సిహెచ్ ఖాదర్ మస్తాన్ (కొండి) పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం



సమావేశంలో తహశీల్దారు కె రవికుమార్

టాస్క్‌ఫోర్స్ సమావేశం

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు, తహశీల్దారు కె రవికుమార్ మాట్లాడుతూ నల్లబర్లీ, తెల్లబర్లి పొగాకు సాగును ప్రభుత్వం నిషేధించిందని, ఎవరు సాగు చేయకుండా చూడాలని టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులకు సూచించారు. రైతులకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఎవరైనా సాగు చేస్తే ఆ రైతులకు అవగాహన పెంచి సాగు చేయకుండా చూడాల్సిన బాధ్యతల అధికారులపై ఉందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలు గ్రామాల్లో పరిశీలించాలని, రైతులకు అవగాహన కల్పించి సాగు చేయకుండా చూడాలని చెప్పారు. ఒకవేళ ఎవరైనా ఏ విధమైన అనుమతి లేకుండా పొగాకు కంపెనీల అనుమతి పత్రం లేకుండా సాగు చేస్తే అలాంటి పొలాన్ని ఆ వ్యక్తి ద్వారా దున్నించాలని సూచించారు. టాస్క్‌ఫోర్స్ కమిటీ కన్వీనర్, ఎఒ కుమారి మాట్లాడుతూ గతేడాది పొగాకు వేసిన రైతు అమ్ముకొనుటకు ఇబ్బంది పడ్డారని తెలిపారు. కనుక ప్రభుత్వం పొగాకు సాగు నిషేధించిందని తెలిపారు. వ్యవసాయ సహాయకులు దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు కూడా అర్థం చేసుకొని అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సభ్యులు ఎస్ఐ రత్నకుమారి, విఆర్ఒలు, విఆర్ఎలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు

ప్రత్యేక ప్రణాళిక: ఎస్పీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించేందుకు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. దీనిలో భాగంగా బాపట్ల జిల్లా లోని ప్రధాన రహదారుల పరిధిలో ఉన్న 19 పోలీస్ స్టేషన్లను గుర్తించి, ఆ ప్రాంతాల్లో ప్రమాదాల నియంత్రణ కోసం తొమ్మిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వారికి సిసిఎస్ డి ఎస్ పి పి.జగదీష్ నాయక్, ఎస్బి 2 ఇన్స్పెక్టర్ ఎం రాంబాబు లతో సోమవారం డిపిఓలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో నుంచి మూడు జాతీయ రహదారులు వెళుతున్నాయని, రాబోయే రోజులలో మరో రహదారి అందుబాటులోకి రానుందన్నారు. జిల్లాలో జరిగే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జాతీయ రహదారులలోనే నమోదవుతున్నాయని తెలిపారు. ఈ ప్రమాదాలను తగ్గించడంలో భాగంగా తొమ్మిది ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశామని, ప్రతి బందంలో ఇద్దరు పోలీసులు, ఇద్దరు నేషనల్ హైవే సిబ్బంది, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నుండి వాలంటీర్లను ఎంపిక చేసినట్లు చెప్పారు. వీరందరికీ డిపిఓలో శిక్షణ ఇచ్చి, రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటం, ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకుని బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం, హెల్మెట్-సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించడం, హైవే ప్రాంతాల్లో ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. ప్రతి బందానికి రేడియం జాకెట్లు, ఎలక్ట్రిక్ బాటన్‌లు, టార్చ్ లైట్లు, కోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ బందాలన్నింటినీ ఎస్‌బి-2 ఇన్స్పెక్టర్, సిసిఎస్-డీఎస్పీ పర్యవేక్షిస్తారని చెప్పారు. రహదారులపై ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే దానికి గల కారణాలను కూడా ఈ బందాలు తెలుసుకుని, పై అధికారులకు నివేదిస్తాయని తెలిపారు.

రైతు వ్యతిరేక చట్టాలను

వెంటనే రద్దు చేయాలి: చుండూరి

ప్రజాశక్తి - మద్దిపాడు


జీవో ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, విత్తన వ్యతిరేక జీవోలను రద్దు చేయాలని రైతు సంఘం జాతీయ నాయకులు చుండూరి రంగారావు డిమాండ్ చేశారు. వ్యవసాయాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటు సోమవారం మండల పరిధిలోని వెంకటరాజు పాలెం గ్రామంలో రైతు సంఘం నాయకులు నేతత్వంలో విత్తన జీవో ప్రతులను తగలబెట్టారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల కోసం కేంద్రం కాంట్రాక్టు వ్యవసాయ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. పంటలు కనీసం మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలన్నారు. ప్రజలు రైతులు హక్కులను ప్రధాని మోదీ హరిస్తున్నారని అన్నారు విత్తనాలుపై కార్పొరేట్ జోకాన్ని నివారించాలన్నారు మాజీ సర్పంచ్ జజ్జర శరత్ బాబు మాట్లాడుతూ గతంలో తీసుకొచ్చిన కేంద్ర వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలని దేశంలో పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాటిని నివారించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు కనపర్తి సుబ్బారావు మాట్లాడుతూ పంట మద్దతు ధరలకు వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ సిఫారసు అమలు చేయాలన్నారు. విదేశీ దిగుమతులపై 11 శాతం సుఖాన్ని రద్దు చేయడం దుర్మార్గం అన్నారు. విత్తనాలపై విధిస్తున్న జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో చుండూరి రామాంజనేయులు, మార్నేని నాగేంద్రం, శ్రీదేవి , సిహెచ్ సుశీల, ఈదర మల్లేశ్వరి, సిహెచ్ రజిని, పాటిబండ్ల పద్మావతి, పాటిబండ్ల ప్రసాదరావు, చుండూరి పద్మావతి, సిరిగిరి వెంకటసుబ్బయ్య, దావులూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజల సమస్యల పరిష్కార అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి వాటికి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రజా సమస్యల అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు ఆన్లైన్లో పంపించినప్పటికీ వాటిని కొంతమంది అధికారులు చూడటం లేదని, అలా చూడని వారిపై చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు. జిల్లా, మండలం, కార్యాలయాలవారీగా ప్రజా సమస్యల అర్జీల పై ఆయన ఆరా తీశారు. మార్టూరు మండలంలో ఎక్కువగా అర్జీలు రావటానికి గల కారణాలపై ఆయన ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పిడి డిఆర్డిఏ లవన్న, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సొమ్ము ప్రభుత్వానిది..

సోకు ప్రైవేట్ వ్యక్తులది..

- మెడికల్ కాలేజీలను ప్రభుత్వ సొమ్ముతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడమే....
- పేదలకు వైద్యం- వైద్య విద్య దూరం చేయడమే పీపీపీ విధానం..
- వైసిపి నాయకుల ధ్వజం..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రభుత్వ సొమ్ముతో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడమే పిపిపి విధానమని, ప్రభుత్వ సొమ్ముతో ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టేందుకు పథకం రూపొందించినట్లు వైసిపి నేతలు ధ్వజమెత్తారు. సోమవారం నాడు ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా విస్తత స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆ పార్టీ నేతలు కూటమి ప్రభుత్వం అనుసరుస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిన ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే చర్యలను ఉపసంహరించి ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో 60 వేల నుంచి 70 వేల సంతకాలు చొప్పున 5 లక్షల సంతకాలు సేకరించినట్లు తెలిపారు. సంతకాలతో కూడిన పత్రాలతో 10 వ తేదీ ఉదయం 10.30 కు ఒంగోలు మిని స్టేడియం నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వద్ద వైఎస్ విగ్రహం వద్దకు ప్రదర్శన చేపట్టి 15న తాడేపల్లి తరలించి.. 17న గవర్నర్ కు అందజేయనున్నట్లు ప్రకటించారు. మార్కాపురం మెడికల్ కాలేజీ పీపీపీ రద్దు కోరుతూ, ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేస్తూ తాము చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు తీవ్రంగా స్పందించారన్నారు. 10 వ తేదీ ఒంగోలు లో చేపట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 10 మెడికల్ కాలేజీలకు రూ.అయిదు వేల కోట్లు వెచ్చిస్తే నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. 18 నెలల కాలంలో రూ 2.76 లక్షలు కోట్లు అప్పు తెచ్చిన చంద్రబాబు మెడికల్ కాలేజీల నిర్మాణానికి రూ.5 వేల కోట్లు వెచ్చించలేరా.? అని ప్రశ్నించారు. పీపీపీ విధానం ద్వారా పేదవాడికి వైద్యం, పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేయడమేనని దుయ్యబట్టారు.

యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్కాపురం జిల్లాగా ప్రకటించడంతోనే సరిపోదన్నారు. ఆర్థికంగా అభివద్ధి చెందే దిశగా దొనకొండ పారిశ్రామిక కారిడార్‌ను మార్కాపురంలో కలపడంతో పాటు, త్రిపురాంతకం - శ్రీశైలం అనుసంధానంగా టెంపుల్ టూరిజం అభివద్ధి చేయాలని, మార్కాపురం మెడికల్ కాలేజీని ప్రభుత్వం నిర్వహించడం, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా ఆ ప్రాంతం అభివద్ధి చెందుతుందన్నారు. పోలీస్ యంత్రాంగం అధికార పార్టీసేవలో తరించిపోతుందని, దీనికి ఆదివారం నాడు జరిగిన ఓ నియోజకవర్గ స్థాయి నాయకుని పుట్టినరోజు వేడుకలే నిదర్శనం అని ఆరోపించారు. ఈ చర్యల వల్లే పోలీస్‌వ్యవస్థ సేవల్లో దేశంలో 36వ స్థానానికి దిగజారినట్లు దునుమాడారు.

ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరు రవిబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైన మెప్మా అక్రమాల విషయం అధికారులు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. తొలుత నాయకులు వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మీడియా సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావు, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీమంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త దద్దాల నారాయణ, మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు, కసుకుర్తి ఆదెన్న, ఉడుముల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువు లోపు అర్జీల పరిష్కారం

కలెక్టర్ రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చిన అర్జీలపై సంబంధిత ప్రత్యేక దష్టి సారించి నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని కలెక్టర్ పి.రాజాబాబు, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు తో కలిసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 352 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మెప్మా స్కామ్‌లో ఎవరినీ వదలం..

- నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తున్నాం..
- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

మెప్మాలో జరిగిన రుణాల కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపిస్తామని, బాధ్యులు ఎంతటి వారైనా వదిలిపెట్టమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో సోమవారం రాత్రి జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ మెప్మా జరిగిన అవకతవకలపై ఇప్పటికే సీఎం, పురపాలక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. మెప్మాలో జరిగిన రుణాల కుంభకోణంపై ఇప్పటికే రాష్ట్ర మెప్మా మిషన్ నుంచి ఉన్నతాధికారులు విచారణ చేపట్టారన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణాధికారిగా జెసి ఆర్ గోపాలకృష్ణ నేతృత్వంలో విచారణ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. వైసీపీ నేతలు మెప్మా కుంభకోణంపై ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. విచారణను నిష్పక్షపాతంగా జరిపిస్తున్నామని ఇందులో బాధ్యులు ఎంతటి వారైనా, అధికారుల ప్రమేయం ఉంటే వారి పైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేతలకు ఎలాంటి అనుమానాలున్నా కలెక్టర్ ద్వారా విషయాలు తెలుసుకోవాలని సూచించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం .పి.ఎస్ స్కీము ను ప్రకటించిందని,. ఈ స్కీము ద్వారా అనుమతులు లేకుండా ప్లాను తీసుకొకుండా నిర్మించిన భవనాలు, ఆపార్టుమెంట్లు, ఇల్లు, డీవియేషన్ తో కట్టిన నిర్మాణాలకు తగిన ఫీజు చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. 2026 మార్చి 11 వరకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని, ఇదే చిట్టచివరి అవకాశం మళ్ళీ భవిషత్తులో ఇలాంటి అవకాశం ఉండదన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొవల్సిందిగా కోరారు. ఒంగోలు నగరంలో లైసెన్సుడ్ ఇంజినీరు ద్వారా రూ. 10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.. 1997 డిశంబర్ 31 తేదికి ముందు కట్టిన భవనాలకు 25శాతం రాయితీ ఉంటుందన్నారు. స్లమ్స్ ఏరియాలోని భవనాలకు 50శాతం రాయితీ కల్పించబడుతుందని తెలిపారు. 2026 మార్చి 11తరువాత బి.పి.ఎస్ చేసుకోని ఇల్లు, భవనాలు ఆపార్టుమెంట్,అదనపు ఫ్లోర్లను ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూల్చివేస్తారన్నారు. పూర్తి వివరాలకు ఒంగోలు నగరపాలక సంస్థలోని " ప్లానింగ్ సెక్షన్" లో సంప్రదించండి లేదా 08592-227766 నెంబర్ కి పోను చేసి సంప్రదించాలని కోరారు.సమావేశంలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే వెంకటేశ్వరరావు,టిడిపి సీనియర్ నాయకులు సింగరాజు రాంబాబు,టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్ పాల్గొన్నారు..